కార్లపై పండుగ డిస్కౌంట్

3 లక్షల వరకు రాయితీ ఇస్తున్న సంస్థలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26: పండుగ సీజన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఆటోమొబైల్ సంస్థలకు నిరాశే ఎదురైంది. దసరా నుంచి దీపావళి పండుగ సీజన్‌లో ఈసారి అమ్మకాలు భారీ స్థాయిలో ఉంటాయని ఆశించిన సంస్థలకు కొనుగోలుదారులు పెద్ద షాకిచ్చారు. దీంతో తమవద్దవున్న స్టాక్స్‌ను వదిలించుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఏకంగా భారీ స్థాయిలో రాయితీలు ప్రకటించాయి. ప్రతియేటా పండుగ సీజన్‌లో అమ్మకాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థలు.. ఈసారి మాత్రం సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించాయి. వీటిలో దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలతోపాటు పలు విదేశీ సంస్థలు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

టాటా నెక్సాన్

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్‌పై కూడా టాటా మోటర్స్ లక్ష రూపాయల వరకు రాయితీని ఇస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఈవీ రకాల్లో లభించనున్న ఈ మాడల్‌పై రూ.16 వేల నుంచి రూ.లక్ష రూపాయల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు మై23 మాడల్‌పై అదనంగా రూ.15 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.

నిస్సాన్ మ్యాగ్నైట్

నిస్సాన్ మ్యాగ్నైట్‌పై రూ.1.25 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. అమ్ముడిపోని ఇన్వెంటరీలను క్లీయర్ చేసుకోవడంలో భాగంగా ఈ ఎస్‌యూవీపై భారీగా రాయితీని కల్పిస్తున్నది సంస్థ. ప్రస్తుతం ఈ కారు రూ.6 లక్షల నుంచి రూ.10.66 లక్షల లోపు లభించనున్నది.

మారుతి గ్రాండ్ విటారా

కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ మధ్యస్థాయి ఎస్‌యూవీ హైబ్రిడ్ మాడల్ గ్రాండ్ విటారాను రూ.1.28 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.

కియా సెల్టోస్

కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..తన ఎస్‌యూవీ మాడల్ సెల్టోస్‌పై రూ.1.3 లక్షల వరకు రాయితీని ఇస్తున్నది. దీంట్లో నగదు రాయితీతోపాటు ఎక్స్చేంజ్ బోనస్, విడిభాగాలపై ప్యాకేజీ కల్పిస్తున్నది. ఈ కారు రూ.10.90 -20.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్‌పై రూ.1.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది సదరు కంపెనీ. మాన్యువల్, ఆటోమేషన్ ట్రాన్స్‌మిషన్‌లో ఈ వాహనం లభిస్తున్నది.

టాటా సఫారి

టాటా మోటర్ తన మాడల్ సఫారిపై రూ.50 వేల నుంచి రూ.1.4 లక్షల వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఈ ఎస్‌యూవీ మాడల్ రూ.15.49-27.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

ఎంజీ హెక్టార్

హెక్టార్ మాడల్‌తో దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఎంజీ మోటర్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి భారీ స్థాయిలో రాయితీ ఇస్తున్నది. అన్ని రకాల మాడళ్లపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు గ్లోస్టర్ ఎస్‌యూవీపై రూ.6 లక్షల ధరను తగ్గించింది. దీంతో ధర రూ.38.80 లక్షల నుంచి రూ.43.16 లక్షలకు దిగొచ్చింది.

మారుతి జిమ్నీ

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి జిమ్నీ మాడల్‌పై రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది మారుతి సుజుకీ. ప్రస్తుతం ఈ కారు రూ.12.74 లక్షల నుంచి రూ.14.79 లక్షల మధ్యలో లభిస్తున్నది.

మహీంద్రా ఎక్స్‌యూవీ 400

మహీంద్రా తన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 400ని రూ.3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. 7.2 కిలోవాట్ల చార్జర్ కలిగిన మాడల్‌పై అత్యధికంగా రాయితీని ఇస్తున్నది.

అగార్ వుడ్.. ఆమ్దానీ పుల్

- సాగుకు ఆసక్తి చూపుతున్న రైతులు
- నాలుగేండ్లలో అధిక ఆదాయం
- ఈ ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): సువాసనకు.. చక్కని ఆరోగ్యానికి.. గృహోపకరణ వస్తువులకు.. ఇలా ఎన్నో రకాలుగా ఉపయోగపడే 'అగార్ వుడ్' సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. సాగుకు అనుకూలమైన వాతావరణం, అధిక ఆదాయం ఇచ్చేది కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలు ఈ పంట సాగును మొదలుపెడుతున్నారు. అటవీ, తోట పంటల సాగులో 'అగార్ వుడ్' రైతులకు సిరులు పండిస్తున్నది. ఇప్పటి వరకు తైవాన్, లావోస్, థాయ్‌లాండ్, మలేషియా, ఇండోనేషియా, సింగపూర్ వంటి దేశాల్లోనే ఈ చెట్లను సాగు చేస్తుండగా..తాజాగా తెలుగు రాష్ట్రాల్లోని రైతులు సైతం ఈ చెట్లను పెంచడానికి ముందుకొస్తున్నారు.

నాలుగేండ్లకే ఆదాయం..

సువాసనలు వెదజల్లే కలప వృక్షాలైన ఎర్రచందనం, శ్రీగంధం మాదిరే అగార్‌వుడ్. అయితే, ఆ చెట్లు ఆదాయం తెచ్చిపెట్టాలంటే దాదాపు 25 నుంచి 30ఏండ్ల పాటు ఎదురుచూడాలి. అదే అగార్‌వుడ్‌ని సాగుచేస్తే నాలుగేండ్లకే ఆదాయం కళ్లజూడొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకసారి సాగుచేస్తే 40ఏండ్లపాటు పలు రకాలుగా ఈ చెట్టు ఆదాయం తెచ్చిపెడుతుంది. మిగితా చెట్లతో పోలిస్తే అగార్‌వుడ్ చెట్లకు చీడపీడల ప్రభావం ఉండదు. ఈ చెట్లు ఫంగస్‌ను ఆహారంగా మలుచుకొని బలంగా పెరుగుతుంది. నాటిన నాలుగేండ్లకు చెట్టు కాస్త లావు అయ్యాక కాండానికి రంధ్రాలు పెట్టి ఫంగస్‌ను ఎక్కిస్తారు. దీంతో కాండం లోపల రెజిన్ లాంటి పదార్థం విడుదలై కొన్ని రకాల రసాయనాలను విడుదల చేయడంతో అగార్‌వుడ్ సుగంధ భరితమవుతుంది. అనంతరం ఆ బెరడు తొలగించి సేకరించి చెక్కముక్కలను కిలోల చొప్పున విక్రయిస్తారు. ఒక చెట్టుకు ఆరునెలల్లో సుమారు మూడు కిలోల వరకు చెక్క ముక్కలు వస్తే కిలో ధర రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకూ ఉంటుంది.

నూనెకు డిమాండ్..

అగార్‌వుడ్ చెక్క ముక్కల్ని ప్రాసెస్ చేసి సేకరించే నూనెకు అరబ్ దేశాల్లో ఎంతో డిమాండ్ ఉంది. నాణ్యతను బట్టి లీటరు నూనె ధర రూ.30-70లక్షల వరకు ధర పలుకుతుంది.

అగార్‌వుడ్‌ను ఉపయోగించే ఉత్పత్తులు

- అగరబత్తీలు, ధూపం, అత్తరు తయారీ
- జీడ్స్‌గా దండలు, బ్రెస్‌లెట్లు
- మెడిసిన్, గ్రీన్ టీ పొడి
- గృహోపకరణాలు

జియో దివాళి ధమాకా

హైదరాబాద్, అక్టోబర్ 26: టెలికం దిగ్గజం జియో..దివాళి ధమాకా ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన చౌకైన 4జీ ఫీచర్ ఫోన్‌ను రూ.699కి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 4జీ నెట్‌వర్క్ పరిధిలోకి మరింత మంది యూజర్లను తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటీవల విడుదల చేసిన ఫీచర్ ఫోన్లను దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని భారీగా తగ్గించినట్లు పేర్కొంది. స్వల్ప కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నదని పేర్కొంది. ఈ ఫోన్‌తో పాటు నెలవారి ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 14జీబీ డాటా, 455 లైవ్ టీవీ చానెళ్లను తిలకించవచ్చును.

వేములవాడను అన్నివిధాలా తీర్చిదిద్దుతాం

- టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్ 26: వేములవాడ పట్టణంతోపాటు రాజన్న క్షేత్రాన్ని అన్ని విధాలా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బద్ది పోచమ్మ ఆలయం దాకా రూ.20లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ మాధవితో కలిసి భూమి పూజ చేసి మాట్లాడారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీ అభివృద్ధి చేస్తామన్నారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మూలవాగు వంతెన నిర్మాణానికి భూసేకరణ కోసం రూ.6కోట్ల 96లక్షలు మంజూరు చేశామని, త్వరలోనే వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. వేములవాడకు త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు తెలిపారు. చైర్‌పర్సన్ మాధవి మాట్లాడుతూ రూ.20కోట్ల నిధులతో పట్టణంలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే 70శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, వైస్ చైర్మన్ బింగి మహేశ్ ఉన్నారు.

పారదర్శకంగా టీచర్లను సర్దుబాటు చేశాం

కలెక్టరేట్, అక్టోబర్ 26: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల సర్దుబాటు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలో జడ్పీ హై స్కూల్స్ 111, ప్రాథమికోన్నత 39, ప్రాథమిక పాఠశాలలు 330 ఉన్నాయి. పలు పాఠశాలల్లో టీచర్ల కొరత ఉంది. దీంతో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 252 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కౌన్సెలింగ్ నిర్వహించగా, కలెక్టర్ హాజరై పరిశీలించారు. సర్దుబాటు చేశారు. ఆయా పాఠశాలలకు కేటాయించిన టీచర్లు అంకితభావంతో పనిచేయాలని, విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఇక్కడ అదనపు రెవెన్యూ కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, డీఈఓ రమేశ్ కుమార్, ఎంఈఓలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఘనంగా భజన మండలి వార్షికోత్సవం

అవునూర్‌లో భజన మండలి సభ్యులు

ముస్తాబాద్, అక్టోబర్ 26: అవునూరు వేంకటేశ్వర స్వామి భజన మండలి వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు భజనమండలిగా ఏర్పడ్డారు. శనివారం భజన కీర్తనలు, స్వామివారిని అలంకరించిన పల్లకిలో ఊరేగించారు.

సిరిసిల్లలో బుల్లితెర నటుల సందడి

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 26: సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుల్లితెర నటులు సందడి చేశారు. జీ తెలుగు ఆధ్వర్యంలో శనివారం మెగా ఈవెంట్ నిర్వహించగా, 'నిండు నూరేళ్ల సావాసం', 'సీతారాముల నిండు నూరేళ్ల సావాసం', 'సీతే రాముడి కట్నం' సీరియల్స్‌లోని నటీ నటులు తమ ఆట, పాటలతో సందడి చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలి

ముకరంపుర, అక్టోబర్ 26: విద్యుత్ సంస్థలో శ్రమ దోపిడీకి గురవుతున్న ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలని ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర నాయకుడు రఘునాథ్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన జిల్లా ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ ఏర్పాటు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యుత్ సంస్థలో ఒకే రూల్ విధానం ఉండాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జిల్లా జేఏసీని ఏర్పాటు చేసి, కార్యవర్గాన్ని నియమించారు. చైర్మన్‌గా గుగులోతు శివకృష్ణ, కన్వీనర్‌గా జీవన్, కో చైర్మన్‌గా శివ, సంతోష్, కో కన్వీనర్‌గా మద్దెల శ్రీనివాస్, పీ శ్రీనివాస్, సోషల్ మీడియా బాధ్యులుగా కే శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 26 : పెద్దపల్లి డివిజన్ పరిధిలోని అన్ని పోస్టాఫీసుల్లో కమీషన్ బేసిస్‌లో పోస్టల్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డివిజన్ సూపరింటెండెంట్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసై, 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. నవంబర్ 4వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులు నవంబర్ 11న సంబంధిత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. ఏజెంట్లుగా నియమితులైన అభ్యర్థులు రూ.5 వేలు సెక్యూరిటీ డిపాజిట్ అందించాలని, మరిన్ని వివరాలకు పోస్టాఫీసు సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు



ఏరియ ప్రేక్షకుల కొరికపై
నేడే చూడండి
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 2.15,6.15
ఏషియన్ లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
11.30,2.30,6.30,9.30



నేడే చూడండి
దిల్
70 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.15,2.45,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
11.15,2.30,6.15,9.30





సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00	స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00	ఇంద్రవాణేంద్ర - కర్నన్‌ఘాట్ 11.15,6.15
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15	తాళ్ళూరి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
పెన్నేషన్ 70 ఎ/సి - ఖైరతాబాద్	వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తూప్రాన్
అంబిలి - సికింద్రాబాద్ 11.00,9.00	11.00,2.00,6.00,9.00

AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.45,4.40,7.20PM	Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 11.00,1.10,7.15PM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.30AM,7.15PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00AM,8.20PM
అమర్ సినిమాస్ - నల్లగండ్ల 10.25,12.40,3.15,8.35	Cinepolis భుధ - శాలిబండ 12.00,5.20PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.25,3.05,8.15	MOVIETIME ప్లాజాపమ్ - అమీర్‌పేట్ 2.00,7.30PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 2.15,10.40PM	MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 2.00,1.00PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 2.15,10.40PM	MOVIETIME ప్లాజాపమ్ - గచ్చిబౌలి 2.00,7.30PM
ఐనాక్స్ - మల్లీగూడ 12.00,4.50,10.40PM	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.20,7.35PM
ఐనాక్స్ - కాచిగూడ 11.00AM,10.40PM	ASIAN CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.15AM,6.15PM
ఐనాక్స్ - కాచిగూడ 2.15,10.40PM	ASIAN CINE పీవీ మేక్స్ - ఉప్పల్ 10.40,4.35,10.30PM
ఐనాక్స్ - వై.జంక్షన్ 11.30AM,8.00PM	ASIAN CINE ఎం.జె.ఆర్ - నారపల్లి 1.25,4.40PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 7.55PM	GPR జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 1.00PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00PM	ASIAN ఏషియన్‌రాశిక - కాప్రా 10.40AM,4.25PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.15,8.05PM	PVR ఏపీఎఫ్‌టెజ్ ఎ/సి - కొంపల్లి 10.45AM,7.30PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40PM	PVR గచ్చిబౌలి - పంజాగుట్ట 7.20,10.10PM
PVR ఏఏఆర్ - ఎర్రమంజిల్ 11.15AM,8.15PM	PVR ఏఏఆర్ - మూసారంబాగ్ 2.00,7.55PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,8.05PM	PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 12.20,8.10PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.15AM,8.00PM	Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.30AM,8.30PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 11.00AM,8.15PM	GLOBAL CINEMAS LLP

3D హిందీ వెర్షన్	5.00,5.45,7.30,10.00,10.45PM
రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15	Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 12.00,1.00,2.30,5.00,7.30,10.00
తారకరామ - కాచిగూడ 11.15,2.15,6.00,9.00	లక్ష్మీనరసింహ - మియాపూర్ 12.30,3.00,8.00,10.30
Cinepolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ 1.00,2.30,6.00,7.30,8.30,11.0,11.10	మురళి సినిమాస్ - చందానగర్ 5.00,7.30,10.00PM
Cinepolis లులూ ఎ/సి - కూకట్‌పల్లి 5.55PM	మురళి సినిమాస్ - బాలానగర్ 5.00,7.30,10.00PM
Cinepolis భుధ-శాలిబండ 12.30,1.10,3.00,3.40,5.30,6.10,8.00,8.40,10.30,11.10PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30,10.00PM
INOX MP - మధీనగూడ 10.10,4.05,10.00	మురళి సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 12.00,2.30,7.30,10.00
INOX పత్వవెక్లిప్ మాల్ - కవాడిగూడ 4.20PM	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.10,11.15,2.50,4.25,7.55,8.25,10.40,11.00
AMR ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 3.45PM	INOX ఎంపీమాల్ - కాచిగూడ 11.45,2.00,8.05,10.40
PVR పీవీఆర్ - ముసారాంబాగ్ 10.45,5.20PM	INOX అశోక - వైజంక్షన్ 12.20,2.55,5.30,8.05,10.40
2D హిందీ వెర్షన్	INOX GSM - మధీనగూడ 11.20,2.40,4.30,9.40,10.40
ఏషియన్ స్పష్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00	INOX పత్వవెక్లిప్ మాల్ - కవాడిగూడ 11.10,1.45,6.55,9.30
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 11.00PM	AMR ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 10.00,11.00,12.45,2.00,5.00,6.30,8.00,9.15,11.00PM
2D తెలుగు వెర్షన్	MOVIETIME ప్లాజాపమ్-గచ్చిబౌలి 10.00,12.30,2.30,3.00,5.30,8.00,10.30
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	పీవీఆర్ ఎ/సి - ఆర్.సి.పురం 1.40PM
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00PM	ASIAN ఎంక్యూబ్- అత్తాపూర్ 11.00,1.45,4.40,7.3510.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00PM	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 11.00,10.30PM
GPR కూకట్‌పల్లి 11.00,4.45,7.45,10.30	ASIAN పీవీ మేక్స్ - ఉప్పల్ 7.50,10.40PM
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 11.00AM	ASIAN పీవీఫ్లుటెజ్ - కొంపల్లి 11.00,4.40,7.35,10.30
3D ఇంగ్లీష్ వెర్షన్	ASIAN రాశిక - కాప్రా 11.00,1.45,7.30,10.30
వెంకటరమణభద్రమతి - కాచిగూడ 11.15,6.15,9.15PM	ASIAN శభరంగ - బిరప్పగూడ 11.15,2.15,6.00,9.00
శ్రీసాయిరామ్-మల్కాజిగిరి 6.30,9.45PM	ASIAN షెహెన్‌షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్ 2.30PM
AMB ఎఎంబి-గచ్చిబౌలి 10.20,12.45,3.10,4.55,5.35,8.00,10.00,10.25PM	PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.00,1.35,7.45,10.20
RASAD ప్రసాద్ మల్టిప్లెక్స్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,1.35,4.00,6.25,8.50,11.15PM	PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 12.25,3.00,5.35,8.10,10.45
MUKTHA విజయలక్ష్మి-ఎల్‌బినగర్ 11.30,1.45,7.30	PVR గచ్చిలియా - పంజాగుట్ట 10.05,12.10,2.45,5.20,7.55,10.30
MOVIETIME ప్లాజాపమ్ ఎ/సి - అమీర్‌పేట్ 1.30PM	PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 11.40,2.15,4.50,7.25,10.00
మిథిలి శ్రీమిథి - సికింద్రాబాద్ 12.00,2.40,5.15,7.45,11.20	PVR పీవీఆర్ - ముసారాంబాగ్ 12.10,2.45,7.55,10.30
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,3.30,5.00,10.00	PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.15,12.40,3.15,5.50,8.25,11.00
Cinepolis లులు మాల్-కూకట్‌పల్లి 12.00,2.30,5.00,7.30,10.00	PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.35,11.25,2.00,4.35,7.10,9.45
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 12.00,12.45,2.30,	PVR ప్రెస్టేజ్ - గచ్చిబౌలి 11.55,2.30,5.05,7.40,10.15PM
	PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.50,12.40,3.15,5.50,8.25,11.00
	PVR ATRIUM - గచ్చిబౌలి 10.25,11.40,2.15,4.50,7.25,10.00
	PVR PRISM - గచ్చిబౌలి 10.50,12.10,2.45,5.20,7.55,10.30
	PPL జిపిఆర్-కూకట్‌పల్లి 10.45,1.45PM
	అమర్ - నల్లగండ్ల 11.10,1.15,3.45,6.05,8.20,10.45

SONY PICTURES RELEASE THROUGH NVR CINEMA 9966963111

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45,6.30,9.45

RASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.15PM	Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 5.25PM
PVR ఆర్.కె-బంజారాహిల్స్ 2.00PM	Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 5.10PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,8.05PM	MOVIETIME ప్లాజాపమ్ ఎ/సి - గచ్చిబౌలి 4.30PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.45,7.20PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 2.15PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30,2.10,8.00	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.30,7.50PM
PVR గచ్చిలియా - పంజాగుట్ట 2.05,11.00PM	INOX జి.ఎస్.ఎల్ - మల్లీగూడ 2.10,7.50PM
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 1.05,7.40PM	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.55PM
PVR పీవీఆర్ - ముసారాంబాగ్ 1.00,7.35PM	INOX పత్వవెక్లిప్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.30PM
PVR ప్రెస్టేజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 2.00PM	INOX అశోక - వైజంక్షన్ 5.00,10.40PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.50,8.00PM	మురళి సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 3.40PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 1.55,7.35PM	మురళి సినిమాస్ - బాచుపల్లి 1.00PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 5.35PM	మురళి సినిమాస్ - చందానగర్ 3.40PM

ఎస్‌